

నుడా ఛైర్మన్ 'కోటంరెడ్డి'కి సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నుడా ఛైర్మన్‌గా నియమితులైన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి ఘన స త్కారం లభించింది. గురువారం ఆ యన నివాసంలో జిల్లా వన్యకుల క్షత్రియ, అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు గండవరం ర విచంద్రన్, ఉపాధ్యక్షు లు తాంద్ర బాబురెడ్డి, పాకం వెంక య్య, సెక్రటరి నెట్రంబాక వెంకటేశ్వ ర్లు, ట్రెజరర్ గండవ రం దీక్షిత్ బా బు, జాయింట్ సెక్రెటరీలు వేగూరు శ్రీనివా సులు, నెట్రంబాక రాజేంద్ర ప్ర సాద్, గండవరపు వెంకట రమణయ్య, సభ్యులు గండవరం భాస్కర్, మేనాటి మొ లకయ్య , టిపీగూడూరు, ముత్తుకూరు, నెల్లూ రు రూరల్ మండలాల నుండి కార్యవర్గ సభ్యులు మరి యు 40వ డివిజన్ ప్రెసిడెంట్ గండవరం రమేష్ బాబు (నాని) కలిసి సన్మానించారు. అగ్నికుల క్షత్రియ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

"తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అంతా మారిపోతుంది.. అవినీతి అక్రమాలకు చెక్ పెడతాం..తెల్లరాయి దొంగలను జైలుకు పంపుతాం..జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన అనుచరులు తెల్లరాయిలో వేల కోట్లు దోచుకున్నారు.. సహజవనరులను కాపాడుతాం" అంటూ నాడు టిడిపి నేతలు గొప్పలు చెప్పారు..ఆ మాటలు మరిచిపోయి. గత ప్రభుత్వానికి మంచి తెల్లరాయిని దోచుకోడానికి అధికారపార్టీనేతలు, ప్రజా ప్రతినిధులు రాబందుల్లా మారుతున్నారు.. సైదాపురం తెల్లరాయిని అడ్డూ అదుపు లేకుండా కొల్లగొట్టడానికి సర్వం సిద్ధం చేశారు. ఇందుకు అధిష్టానంలోని పెద్దలు సహకారం ఉందనే ప్రచారం సాగుతోంది. నెల్లూరుకు చెందిన కొందరు నాయకులు సైదాపురంలో మైనింగ్ మాఫియాను మళ్లీ ప్రారంభించినట్లు తెలిసింది. ఈ ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు రగిలిపోతున్నారు.. "మా ప్రాంతంలో మీ పెత్తనం ఏమిటి" అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఈ అంశం టిడిపి పెద్దలకు తలనొప్పిగా మారుతోంది..

సైదాపురంలో తెల్లరాయి రాబందులు

- ◆టిడిపి ఎంఎల్‌ఎలు, నేతల మధ్య రగడ
- ◆పుష్పను సరుకు ఎత్తనివ్వనీయడం లేదు
- ◆అధిష్టానానికి తలనొప్పులు
- ◆సహజవనరులు కొల్లగొట్టేందుకు ప్రయత్నాలు

సైదాపురంలో తెల్లరాయి మైనింగ్ గనులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సైదాపురం ఒకప్పుడు మైకాకు ప్రసిద్ధి...ఇప్పుడు తెల్లరాయితో మళ్లీ తెరమీదకు వచ్చింది.. ఎన్నో ఏళ్లనుంచి ఇక్కడ గనులున్నప్పటికీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సమయంలో ఒక్కసారిగా తెల్లరాయి బంగారంగా మారింది. టన్ను రెండు, మూడు వేల నుంచి ఏకంగా రూ. 20 నుంచి రూ. 30 వేలకు చేరింది. అప్పటి వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు సిఎం కార్యాలయం వేదికగా అవినీతికి తెరతీశారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసులను చేతిలో పెట్టుకొని సైదాపురం నుంచి దోచీ భారీగా తెల్లరాయి అమ్ముకున్నారు. సిఎం కార్యాలయం, మంత్రులు, ఎంఎల్‌ఏలు, నేతలు కలిసి అందిన వరకు దోచుకున్నారు. ఏడాది కాలంలో సుమారు సుమారు రూ.5 వేల కోట్లు వరకు తరలిపోయిందని ప్రచారం జరిగింది. వైసిపి ప్రజాప్రతినిధులు, నేతలు కలిసి పంచుకున్నారు. మైనింగ్ లీజ్ దారులను బెదిరించి తరిమేశారు. ప్రభుత్వం, ప్రయివేటు, పట్టా, భూమి ఎక్కడ కనిపిస్తే అక్కడ తవ్వకాలు చేశారు. పంపకాల వద్ద వైసిపి నేతల మధ్య రగడ సాగింది. ఎన్నికలకు ఆర్నెల్ల ముందు 'ప్రజాశక్తి'తోపాటు అనేక పత్రికలు ఇక్కడ అవినీతిని వెలికి తీశాయి. రాష్ట్రమంతా చర్చసాగింది. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు, నారా లోకేష్ జిల్లానేతలతో చర్చించారు. అవినీతిని ప్రశ్నించరా,?. సహజవనరులు కొల్లకొడుతుంటే చూస్తుంటారా? అంటూ క్లాస్ తీసుకున్నారు. నారా లోకేష్ పాదయాత్ర సందర్భంలోనూ తెల్లరాయి దొంగలను జైలుకు పంపుతామని హెచ్చరించారు.

అప్పుడు..ఇప్పుడు..అంతే..!

వైసిపి ప్రభుత్వానికి, టిడిపికి పెద్దగా తేడా కనిపించడం లేదు. అప్పుడు సైదాపురం మైనింగ్‌లో ఏం జరిగిందో ఇప్పుడు అదే జరుగుతుందనే విమర్శలున్నాయి. ఎన్నికల అనంతరం మైనింగ్ లీజ్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. నూతనంగా చట్టం తీసుకొస్తే సహజవనరులను దోచేది జరగకుండా చూస్తామంటూ చెప్పుకుంది. వైసిపి ప్రభుత్వంలో ఒరిజినల్ మైనింగ్ లీజ్‌దారులు పెద్ద ఎత్తున నష్టపోయారు. ప్రభుత్వం మారితే మా పరిస్థితి మారుతుందని ఆశపడ్డారు. ప్రభుత్వం పోర్టు మారింది తప్ప పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. సైదాపురం మైనింగ్‌లో ఎన్ని వేల కోట్లు తెల్లరాయి ఉందో అధికారులకు అంతుపట్టడం లేదు. ఎక్కడ తవ్వినా తెల్లబంగారమే. చైనాలో దీని గిరాకీ రోజు రోజుకు పెరుగుతోంది. దీనిని సొంతం చేసుకోడానికి టిడిపిలోని కొందరు ప్రజా ప్రతినిధులు,నేతలు వ్యూహరచన చేసినట్లు తెలిసింది. చైనా కంపెనీలతోనూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని ఓ ప్రజా ప్రతినిధి ఈ విషయంలో చక్రం తిప్పుతున్నారనే ప్రచారం సాగుతోంది. అందుకు కొందరు నేతలు జతకట్టారు. తవ్వకాలు చేసి, సరుకు ఎత్తడానికి సిద్ధమవుతున్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు అనధికారంగా తెల్లరాయి తరలిస్తుండడంతో గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేటకు చెందిన ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మా ప్రాంతంలో వాళ్ల పెత్తనం ఏమిటనే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు తెలిసింది. పోలీసులు దాడి చేసి వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం వాహనాలు సైదాపురం పోలీసు స్టేషన్‌లో ఉన్నాయి. ఎట్టి పరిస్థితుల్లో మా సంగతి తేల్చకుండా సరుకు ఎత్తనివ్వమంటూ చెప్పినట్లు తెలిసింది. టిడిపి ప్రజాప్రతినిధులు, నేతల మధ్య తెల్లరాయి రగడ రోజు రోజుకు పెరుగుతోంది. ఈ విషయంలో అధిష్టానంలోని కొందరు వ్యక్తులు సహకారం ఉందనే ప్రచారం సాగుతోంది. ఎవరి వాటా ఎంత తేలే వరకు సరుకు ఎత్తడం కుదరదని చెప్పినట్లు సమాచారం. తెల్లరాయి దోచుకోడానికి నేతలు వాలిపోతున్నారు. అధికారపార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల మధ్య వచ్చిన గ్యాప్ భగ్గుమంటుంది.

పార్టీ పెద్దల పాత్ర ఎంత..?

సైదాపురం తెల్లరాయి వ్యవహారంలో పార్టీ పెద్దలు ఎవరు నడిపిస్తున్నారో అంతుబట్టడం లేదు. పార్టీకి పెద్ద ఎత్తున నిధులు ఇస్తామనే హామీతో ఈ వ్యవహారం నడుపుతున్నారనే ప్రచారం ఉంది. ఇక్కడ మైనింగ్ లీజ్‌దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'వైసిపి వాళ్లు అక్రమాలకి తీసుకొని తరిమేశారు.. టిడిపి వాళ్లు అసలు సైదాపురంలోనే అడుగు పెట్టనివ్వలేదు' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మద్యంపాలసీ, ఇసుక పాలసీ వచ్చిన తొలి రోజులు పెద్ద ఎత్తున విమర్శలొచ్చాయి. ప్రభుత్వంపైనా అనేక విమర్శలు వచ్చాయి. అటు తరువాత సిఎం జోక్యం చేసుకొని ఇసుక, మద్యం పాలసీని కొంత గాడిలో పెట్టారు. తెల్లరాయి విషయంలోనూ సిఎం జోక్యం చేసుకోకపోతే టిడిపి ప్రభుత్వం రెండు ప్రజల ముందు దిగజారిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సహజవనరులు దోపిడీకి గురికాకుండా, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు..

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

నెల్లూరు :రీసర్వే గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. డిఆర్‌ఓ ఉదయభాస్కర్‌రావు, నెల్లూరు ఆర్డీవో అనూష, ఆత్మకూరు ఆర్డీవో పావని, తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నివారిద్దాం..

ప్రజాశక్తి-నెల్లూరు :కిషోరి వికాసం-2.0 స్కీంలో శిక్షణ కార్యక్రమం ద్వారా జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల కు వ్యతిరేకంగా కిషోరి వికాసం-2.0 కిషోరి బాలికా స్వేచ్ఛా సంపూర్ణ సాధికారిత కోసం సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన అధికారులతో కలిసి ఆవిష్కరించారు.జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ శాఖ అధికారి బి. హేనసుజన్, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి. సురేష్ ,డిఎంహెచ్ఓ ఎం. పెంచలయ్య, డిఇవో పోలీసుస్టేషన్ డిఎస్‌పి సిహెచ్. రామారావు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, సిఐ సిహెచ్ కస్తూరెడ్డి సమగ్ర శిక్ష పిఒ. ఉషారాణి ఉన్నారు.

మద్యం షాపును తొలగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :గత 24 రోజులుగా పరమేశ్వరి నగర్ వాకర్స్ రోడ్డులోని మద్యం షాపును ఎత్తివేయాలని స్థానికులు నిర్వహిస్తున్న నిరవధిక దీక్షకు సిపిఐ నగర కమిటీ మద్దతు తెలిపింది. గురువారం పరమేశ్వరి నగర్ ప్రాంతంలో స్థానికులు, మహిళలునిర్వహిస్తున్న దీక్షకు మద్దతుగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ ఆధ్వర్యంలో సభ్యులు దీక్ష శిబిరంలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.సిపిఐ జిల్లా షాన్ వాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ నగర సిపిఐ నాయకులు లతీఫ్ అహ్మద్, షకీల్, వెంకటేశ్వర్లు, షాకిర, అశోక్, రఫీ, సందాని ఉన్నారు.

'పంటల బీమా'ను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో పంటలను సాగు చేస్తున్న ప్రతి రైతు పంటల బీమా పథకంలో చేరాలని కలెక్టర్ ఒ. ఆనంద్ సూచించారు. గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో పంటల బీమా పథకం పై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ మొదటి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత పథకం ఉద్దేశాల గురించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సం యుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత బీమా పథకాల్లో గుర్తించిన పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు చేరే విధంగా అధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అదేవిధంగా వాతావరణాంశాల ఆధారంగా కలిగే పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించటం జరుగుతుందన్నారు. జిల్లా ఉద్యానవన శాఖధికారి సుబ్బారెడ్డి, సిపిఓ రాజు, ఇరిగేషన్ ఎస్ ఇ దేశ్ నాయక్, ఇన్సూరెన్స్ కంపెనీ, బ్యాంకు ప్రతినిధులు ఉన్నారు.

'విజ్ఞాన వీచికలు' పుస్తకావిష్కరణ

మాట్లాడుతున్న విటపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి-నెల్లూరు :2010 నుంచి 2024 వరకు సండే మార్కెట్ కమిటీ ప్రచురించిన 15 క్యాలెడర్ల విజ్ఞానాన్ని సంకలన రూపంలో విజ్ఞాన ప్రచురణలు ప్రచురించిన "విజ్ఞాన వీచికలు" – సండేమార్కెట్ క్యాలెండర్లు అన్న పుస్తక ఆవిష్కరణ సభ సండే మార్కెట్ సమావేశ హాలులో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎంఎల్‌సి విఠపు బాల సుబ్రహ్మణ్యం పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. విజ్ఞన ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ జి.మాల్యాద్రి అధ్యక్షత వహించారు. పుస్తక తొలిప్రతిని తెలుగు భాషోద్యమనాయకులు చలంచర్ల భాస్కర్ రెడ్డి కి అందించారువిటపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ విజ్ఞాన వీచికలు అన్న గ్రంథం ఒక కరదీపికగా ఉపయో గపడ తుందన్నారు. నేటి సమాజం అబద్ధాలు, అసత్య ప్రచారాలతో నడుస్తుందని, నిజం నిర్భయంగా చెప్పే అవకాశాన్ని ఇవ్వడం లేదన్నారు. నిజాన్ని పదే పదే ఒపికగా చెప్పాల్సిన అవసరముందన్నారు రచయిత ఈతకోట సుబ్బారావు మాట్లాడుతూ ఈ విజ్ఞాన వీచికలు అన్న గ్రంథం – చరిత్ర, సంస్కృతి, ఉద్యమాలు, ఆవేశం, ఆక్రందన, అధ్యయనం మొత్తం రంగరించి పోత పోసిన భండాగారం గావుందని, ఇది పెద్ద బాలశిక్ష కంటే అమూల్యమైనదన్నారు. తెలుగు భాషోద్యమ నాయకులు చెలంచర్ల భాస్కర్‌రెడ్డి, ప్రగతి శీల ప్రజావేదిక నాయకులు ఎస్ చంద్రన్, సండే మార్కెట్ అధ్యక్షులు హాఫీజుద్దీన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సండే మార్కెట్ సభ్యులు శరవణన్, మురుగేషన్, ముత్తు, నాగేంద్ర, సతీష్ కుమార్, గణేష్, రతీష్ , హరి,నాగుస్వామి పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలో మహాదేవపురంలో పొగాకు బోర్డ్ -1 ఆధ్వర్యంలో పొగాకు పంట నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు అవగాహన నిర్వహించారు. పొగాకు బోర్డు 26 వేలం నిర్వహణ అధికారి ఎం.కిరణ్, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ వి శివ కుమార్,జిపిఐ కంపెనీ ప్రతినిధి ఉన్నం శ్రీనివాసులు,పిఎస్‌స్ కంపెనీ ప్రతినిధి రామాంజనేయులు పాల్గొన్నారు. వేలం నిర్వహణ అధికారి కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయ వాతావరణ పరిస్థితులు కారణంగా పొగాకు పండించే బ్రెజిల్ , చైనా, జింబాంబ్వే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉందన్నారు. ఈ ఏడాది మన దేశంలో పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండొచ్చని తెలిపారు. పిఎస్ఎస్ కంపెనీ ప్రతిందిగి రా మాంజనేయులు, జిపిఐ కంపెనీ ప్రతినిధి ఉన్నం శ్రీనివాసులు మాట్లాడారు.

దశదిన కర్మకు 'ఇంటూరి' హాజరు

చంద్రబాబుతో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడు దశదిన కర్మ నారావారిపల్లెలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడుతో కలిసి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ ఎంఎల్ఎ ఇంటూరి, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్‌తో కలిసి రామ్మూర్తినాయుడు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. హీరో రోహిత్‌ను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : రూ. 2 లక్షల వార్షిక వేతనంతో 40 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు హ్యూండాయ్ కంపెనీకి ఎంపికైనట్లు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ తెలిపారు. గురువారం కంపెనీ హెచ్‌ఆర్ మౌలాలి, కుతుబ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 77 మంది విద్యార్థులు హాజరు కాగా 40 మంది ఉద్యోగాలకు అర్హులుగా నిర్ణయించారని డాక్టర్ విజయ శ్రీనివాస్ తెలిపారు. ఏప్రిల్‌లో హైదరాబాదులోని హుందాయ్ కంపెనీలో జాయిన్ కావాలని మౌలాలి పేర్కొన్నారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీకి ఒకేసారిగా 40 మంది విద్యార్థులకు ఎంపిక కావడం కాలేజీ విద్యార్థుల సమర్థతకు తార్కానమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ కార్యక లాపాలను మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె కోటయ్య, ప్లేస్మెంట్ ఇన్‌ఛార్జి సాహిత్య, ప్లేస్మెంట్ కార్యాల ఇన్ చార్జ్ సుమలత పర్యవేక్షించారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని వరిగొండబిట్-1, 2, గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి వరి నారుమడులలో తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సుమంత్, ఏఇవో ప్రసన్న ఉన్నారు.

గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని చేవూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

హౌస్ హోల్డ్ మ్యాపింగ్ తప్పనిసరి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :ప్రతి ఒక్కరూ హౌస్ హోల్డ్ మ్యాపింగ్, ఎన్‌పిసిఐ తప్పని సరి అని ఎంపిడిఒ అప్పాజీ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 17 పంచాయతీల్లో ప్రజలు తప్పనిసరిగా ఈనెల 30వ తేదీలోగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సర్వే చేస్తున్న సిబ్బందికి సహకరించి ప్రతి ఒక్కరు మ్యాపింగ్ చేయించుకోవాలన్నారు. దీనివల్ల ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతాయన్నారు.

ఉపాధ్యాయుడు మృతికి నివాళి

నెల్లూరు :విజయనగరం జిల్లా గజపతి నగరం, బాలాజీ పాలిటెక్నిక్ కాలేజ్ లో లీడర్షిప్ ట్రైనింగ్ లో గురువారం ఎస్. శ్రీనివాస రావు అనే మరో ఉపాధ్యాయుడు గెండెపోటుతో మతి చెందడం బాధాకరమని, ఉపాధ్యాయుడి మతి పట్ల ఫ్యాప్టో జిల్లా శాఖ శ్రద్ధాంజలి ఘటి స్తుందని తెలిపారు. ఉపాధ్యాయులతో పని ఒత్తిడి పెంచే పద్ధతిని విడనాడాలని ఫ్యోఫ్టో జిల్లా శాఖ చైర్మన్, సెక్రటరీ జనరల్‌సురేంద్ర రెడ్డి ,మాస.ప్రసాద్ తెలిపారు.

ప్రాసెసింగ్ యూనిట్ల పరిస్థితి ఏమిటి ?

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆక్వా కల్చర్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. నెల్లూరులో ఎలాంటి కృషి చేస్తున్నారో వివరించాలన్నారు. ప్రతిపాదిత, లేదా నిర్మాణంలోని ప్రాసెసింగ్ యూనిట్ల సంఖ్య, వివరాలు, ప్రభుత్వం అందించిన నిధుల వివరాలు. ఆక్వాకల్చర్ ఉత్పత్తులకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల వివరాలు తెలియజేయాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వం ఏదైనా ప్రచార కార్యక్రమాలు, ప్రచారాలను నిర్వహించిందా అని ఆరా తీశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయమంత్రి రవనీత్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, నెల్లూరు జిల్లాలతో సహా దేశవ్యాప్తంగా ఆక్వాకల్చర్ ఉత్పత్తుల ప్రాసెసింగ్‌ను పెంచడానికి, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన అమలు చేస్తున్నామన్నారు.

మిథాని ప్రాజెక్టు ఏర్పాటు చేయండి

ఉమ్మడి నెల్లూరు జిల్లా అభివద్ధిలో కీలకం కానున్న మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) పరిశ్రమ ఏర్పాటుకు త్వరిగతిన చర్యలు తీసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విన్నవించారు. గురువారం రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ఎంపి వేమిరెడ్డి.. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం మిథాని పరిశ్రమ ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. రూ.3982.00 కోట్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే ఈ పరిశ్రమ ద్వారా దాదాపు 10 వేలమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయని చెప్పారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలోని మిథాని పరిశ్రమ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం బొడ్డువారిపాలెం గ్రామం వద్ద 110 ఎకరాలు కేటాయిస్తూ 2017లో ఉత్తర్వులు ఇచ్చింది. కాంపౌండ్ వాల్‌ను నిర్మించింది.కనిగిరి రిజర్వాయర్ నుంచి నీటిని అందించేందుకు నీటిపారుదల శాఖ సుముఖత వ్యక్తం చేసింది. పర్యావరణ అనుమతుల్లేకుండా మంజూరయ్యాయి. పనులు ముందుకు సాగలేదన్నారు.

రాజ్‌నాథ్‌సింగ్‌ను సత్కరిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

'అపోలో'లో లంగ్ లైఫ్ స్క్రీనింగ్ పరీక్షలు

మాట్లాడుతున్న అపోలో వైద్యులు

ప్రజాశక్తి-నెల్లూరు

అపోలో వైద్యశాలలో ఊపిరితిత్తుల కేన్సర్లను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్సలు అందజేసేందుకు 'లంగ్ లైఫ్ స్క్రీనింగ్' పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ వైద్యశాల డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ ప్రకటించారు. గురువారం అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ దేశంలో సారిగా లంగ్ లైఫ్ పేరుతో ఊపిరితిత్తుల స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్‌ను ప్రారంభించిందని చెప్పేందుకు సంతోషంగా ఉందన్నారు. అపోలో అంకాలజీ సర్జన్ డాక్టర్ మనోభిరామ్, అంకాలజీ ఫిజీషియన్ డాక్టర్ హరిత, పల్మనాలజిస్టులు డాక్టర్ ఉమా మహేష్, డాక్టర్ శ్రావణితో కలిసి ఆయన ప్రసంగించారు. ఊపిరితిత్తుల కేన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా లంగ్ క్యాన్సర్లను నివారించడానికి దేశంలోనే తొలి సారిగా అపోలో హాస్పిటల్స్ గ్రూపు లంగ్ లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ను ప్రారంభించిందన్నారు. 50 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు కలిగిన వారు ఎక్కువగా ఊపిరితిత్తుల కేన్సర్ భారిన పడే అవకాశముందన్నారు. అలాంటి వ్యక్తులు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అపోలో ఆస్పత్రిలో అతితక్కువ ఫీజుతోనే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అంకాలజీ సర్జన్ డాక్టర్ మనోభిరామ్, అంకాలజీ ఫిజీషియన్ డాక్టర్ హరిత, పల్మనాలజిస్టులు డాక్టర్ ఉమా మహేష్, డాక్టర్ శ్రావణి అపోలో లంగ్ లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని గుర్తించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తద్వారా చికిత్స అందివ్వనున్నట్లు చెప్పారు.

ఇళ్లు కోల్పోయేవారికి పరిహారం అందజేయాలి : సిపిఎం

కాలనీవాసులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పరిధిలో పెన్నా నదిపై నూతనంగా నిర్మిస్తున్న రెండో బ్రిడ్జి నిర్మాణం కారణంగా ఇల్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం అందజేయాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం 53వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర పురం పెన్నా బ్రిడ్జి కింద ప్రాంతాల్లో పర్యటించి ఇళ్లను కోల్పోతున్న బాధిత కుటుంబాలను సిపిఎం నాయకత్వం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనేకమంది ప్రజలు కన్నీరు మున్నీరు అవుతూ సిపిఎం నాయకుల దష్టికి వారి సమస్యలను తెలియజేశారు. ఈ సమస్యపై మీడియాతో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్ మాట్లడారు. నగర నియోజకవర్గ పరిధిలో పెన్నా నదిపై నిర్మిస్తున్న రెండవ పెన్నా బ్రిడ్జి కారణంగా వందలాదిమంది ఇల్లు కోల్పోతున్నారన్నారు. వారంతా 6 ఏళ్లకు పైబడి నివసిస్తున్నారని, ఆ ప్రాంతంలోని ఇళ్లకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు.ఉన్నతాధికారులను కలిసి వివరణ తీసుకున్న తర్వాత కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులురెడ్డి, సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

గుడ్లూరులో..

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు మెయిన్ బజార్ లో ఉన్న పురుగు మందులు, ఎరువులు షాపులపై జిల్లా అగ్రికల్చర్ అధికారులు దాడులు చేసి తనిఖీలు నిర్వహించారు. రికార్డుల్లో నమోదు కాకుండా ఉన్న రూ. 53,200 విలువగల రూ. 200 యూరియా బస్తాలు గురువారం స్వాధీనం చేసుకున్నారు. అనుమతి పొందే వరకు స్వాధీనం చేసుకున్న యూరియా బస్తాలు రైతులకు అమ్మ రాదని అధికారులు ఎరువులు పురుగు మందుల వ్యాపారులని ఆదేశించారు. ఎరువులు దుకాణంలో ఉన్న రికార్డులు బిల్ పుస్తకాలు పరిశీలించారు. స్టాకు నిల్వలు రికార్డుల్లో నమోదు కాకపోవడం పై అధికారులు ఎరువుల వ్యాపారులను ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా ఏడిఏ కన్నయ్య కావలి ఎంఏఓ లలిత నాగ మనోహర్ ఎఒ రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణ పరిధిలోని అన్ని ప్రయివేటు ఎరువుల షాపులను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో నెల్లూరు భూసార పరీక్ష సహాయ వ్యవసాయ సంచాలకులు కె. కన్నయ్య గురువారం తనిఖీలు చేశారు. కందుకూరు పట్టణం లోని ప్రైవేట్ ఎరువుల షాపులను తనిఖీ చేసి అధీకత ఎరువుల తయారీ నుండి లైసెన్సు నందు పొందుపరచని ఫారం ఓ ఎరువులను, ఈ పాస్ మిషన్ లోని నిల్వలు ,రిజిష్టర్ లోని నిల్వలు సరిగా లేకపోవడం వలన 1985 ఎరువుల చట్టం, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారికి సూచించారు.వారి వెంట నెల్లూరు మండల వ్యవసాయాధికారి నాగమోహన్, కావలి మండల వ్యవసాయాధికారి లలిత ఉన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి -వెంకటాచలం : ఈనెల 26, 27 తేదీల్లో విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాల, కావలిలో నిర్వహించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఇంటర్ కాలేజియేట్ పురుషుల ఆటల పోటీల్లో, యూనివర్సిటీ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరచి, తగ్ ఆఫ్ వార్ విభాగంలో మొదటి స్థానం, బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ద్వితీయ స్థానం, యోగా విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. గురువారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు గారు, రిజిస్ట్రార్ డాక్టర్ కె సునీతస్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ సి. హెచ్. వెంకట్ రాయులు విజేతలను అభినందించారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు

మాట్లాడుతున్న రాజా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆటో కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మ రంగా సాగుతోందని సిఐటియు మండల కార్యదర్శి మా రుబోయిన రాజా పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు మం డలం నరుకూరు సెంటర్ లో గురువారం ఆటో యూని యన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారు బోయిన రాజా, కొల గట్ల సురేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నరు కూ రు సెంటర్ ఆటో స్టాండ్ అధ్యక్షులు పరశురామయ్య, కా ర్యదర్శి గో పి, ట్రెజరర్ శివ, మరియు కమిటీ సభ్యులు పచ్చా చిన్న, గణేష్, దయాకర్, భాస్కర్, మనోహర్ ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై నిర్లక్ష్యం సరికాదు : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :గిరిజన గురుకులాల్లో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ సమ్మెబాట పట్టి 14 రోజులు అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఈసమస్యను పరిష్కరించాలని సిపిఎం నగర కమిటీ వినతిపత్రం అందజేసింది. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన అధికారి విజయ్‌కుమార్‌ను కలిసిన సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, శాఖా కార్యదర్శులు మట్టిపాటి శ్రీనివాసులు, జమ్ముల శ్రీనివాసులు,లోకేష్ పాల్గొన్నారు.

చేవూరులో 'ఆధార్' క్యాంప్

గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని చేవూరులో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ సెంటర్ లో గుడ్లూరు మండల ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు సూచనల మేరకు 22 మందికి ఆధార్ అప్‌డేట్ చేశారు.చేవూరు డిజిటల్ అసిస్టెంట్ వాయిల రవితేజ. హరినాథ్ పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : జ్యోతిబాపూలే వర్ధంతి సభ కందుకూరు వైసిపి కార్యాలయంలో గురువారం నిర్వహించారు. కృష్ణ బలిజ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, బిసి నాయకులు పాశం కొండయ్య అధ్యక్షత వహించారు. బిసి ఉద్యమ నాయకులు గాండ్ల హరిప్రసాద్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు,. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రేణమాల అయన్న ,సచివాలయ కన్వీనర్ షేక్ రహీం ,సీనియర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడారు.

టిడిపి కార్యాలయంలో.. టిడిపి కార్యాలయంలో పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. .పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, షేక్ రఫీ, మహర్షి శ్రీను, షేక్ రూబీ, కూనం నరేంద్ర, చుండూరి శ్రీనివాసులు, ముచ్చు వేణు, షేక్ సలాం,ఎం వెంకటేశ్వర్లు ఉన్నారు.

పూలే విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

కెవిపిఎస్ ఆధ్వర్యంలో.. నెల్లూరు : మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రఘురామయ్య ఆలూరు తిరుపాలు మాట్లాడారు. కెవిపిఎస్ నాయకులు జి. సుధీర్, శేషం సుదర్శన్ పచ్చు మధు, దారా శివయ్య, ఉంద్రాళ్ల సీనయ్య ఎన్వి రమణయ్య కవిలి. సురేష్ గిరిబాబు పాల్గొన్నారు.కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఎం భాస్కర్ రావు మాట్లాడారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: హోటల్ యజమానులు తమ దుకాణాలకు వచ్చే వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, తాజా వంటకాలను మాత్రమే విక్రయించాలని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ హోటల్ యజమానులకు సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్ వాతావరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫ్రీజర్ లో నిల్వ ఉంచిన వంటకాలు, మాంసం సరఫరా చేయకూడదని తెలిపారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గా ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, హోటల్ యజమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

మతిభ్రమించిన యువతిని హక్కున చేర్చుకున్న 'మనోబంధు'

ప్రజాశక్తి-కావలి: గత కొన్ని రోజులుగా మతిభ్రమించి కావలి రోడ్లపై తిరుగుతున్న ఓ యువతిని గురువారం కడపకు చెందిన మనోబంధు ఫౌండేషన్ వారు హక్కున చేర్చుకుని, వారి ఆసుపత్రిలోచికిత్స ప్రారంభించారు. గత కొద్దిరోజులుగా ఎక్కడినుండో కావలికి వచ్చిన సుమారుగా 20 సంవత్సరాల వయస్సు గల ఒక యువతీ కావలి ఆర్టీసీ బస్టాండ్, ట్రంక్ రోడ్డు పై సంచరి స్తుంటే, ఆర్టీసీ సిబ్బంది, అరుంధతీయపాలెం వాసులు ఆమెకు ఆహారం, దుస్తులు సమకూర్చేవారు. ఇటీవల కాలంలో ఆమె ప్రజలు, ప్రయాణికులపై దాడులు చేస్తుండడంతో, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ ఈవిషయాన్ని కడపకు చెందిన మనోబంధు ఫౌండేషన్ నిర్వాహకులు శివారెడ్డికి సమాచారం అందించారు. శివారెడ్డి తమ అంబులెన్సును కావలికి పంపించారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి: బడుగు బలహీన వర్గాలఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని బ్లడ్ వారియర్స్ టీం సహకారంతో బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు, గౌరవాధ్య క్షులు ఉరిటి గోవిందు,ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు ప్రారంభించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సోమిశెట్టి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ విజయవాణి, అళహరి సుధాకర్, చవల రామకృష్ణ, ఎం.మాలకొండారెడ్డి పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రక్తదానం చేసే వారిని అభినందించారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

ప్రతి కుటుంబానికీ భరోసా

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికీ భరోసా కల్పిస్తు న్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్య లతో వివిధ హాస్పిటల్లో చికిత్స పొందిన 15 మందికి సంబందించిన రూ. 26,89,866 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి పెద్దదిక్కుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలబడుతు న్నారని తెలిపారు.కావలి నియోజ కవర్గంలో ఇప్పటివరకు 87 మంది కి రూ. 74,60,477 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ గుత్తికొండ కిషోర్ బాబు, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, నాయకులు యన్నా బత్తిన వెంకటేశ్వర్లు, కండ్లగుంట మధుబాబు నాయుడు, బండి అమర్ రెడ్డి, తిరువీధి ప్రసాద్, దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: ప్రస్తుత సీజన్లో గర్భిణుల, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో గురువారం ఎఫ్ఎసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ కాలనీ ప్రాంతంలో దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న రోగుల ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనింగ్‌కు అనుమతిస్తే ప్రాణానికి ముప్పు..

ప్రజాశక్తి-వరికుంటపాడు: మైనింగ్‌కు అనుమతిస్తే ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని జంగం రెడ్డిపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని జంగంరెడ్డిపల్లిలో ఇటీవల కొందరు తెల్లారాయిని చేపట్టేందుకు జేసీబీ సాయంతో కొండపై తవ్వకాలు చేపట్టారు. సమాచారం అందుకున్న గ్రామస్తులు తవ్వకాలను అడ్డగించి, రెవెన్యూ అధికారులు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఐ రఘునాధ్ గ్రామస్తులను స్టేషన్ కు పిలిపించి తవ్వకాలు జరిపేందుకు అనుమతులు ఉన్నాయని అడ్డుకోరాదని తెలపడంతో గ్రామంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

అదృశ్యమైన బాలిక అప్పగింత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో బుధవారం అదృశ్యమైన బాలికను గంటల వ్యవధిలో కనిపెట్టి ఆత్మకూరు పోలీసులు కుటుంబసభ్యులకు అప్పగించారు. ఆత్మకూరు డిఎస్‌పి కె వేణుగోపాల్ తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న షమీమ్ అనే విద్యార్థిని కనిపించడం లేదని బుధవారం సాయంత్రం తమకు ఫిర్యాదు అందింది.ఫిర్యాదు అందుకున్న ఆత్మకూరు పోలీసులు నాలుగు టీంలుగా ఏర్పడి రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టారు. బాలిక ఉదయగిరిలో ఉన్నట్లుగా గుర్తించి గురువారం ఆ బాలికను క్షేమంగా కుటుంబసభ్యులకు అప్పగించారు. కష్టపడి బాలికను ట్రేస్ చేసిన సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానీ బాషాను వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

సేవలను వినియోగించుకోండి

ప్రజాశక్తి-ఉదయగిరి: ఉప ఖజానా కార్యాలయ సేవలను సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి ఎస్‌టిఒ దయాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కార్యాలయం పరిధిలోని రిటైర్మెంట్ ఉద్యోగులు ఉపాధ్యాయులు పలు రకాల బిల్లులు తదితర సేవలను సకాలంలో తమ పనులను ఉపయోగించుకోవాలని అందుకు కార్యాలయం సిబ్బంది ఎల్లవేళలా కార్యాలయంలో అందుబాటులో ఉంటారన్నారు. కార్యాలయం ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కార్యాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్లను ప్రోత్సహించండి

ప్రజాశక్తి-నెల్లూరు: మహిళా సాధికారతే లక్ష్యంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే అర్బన్ మార్కెట్ స్టాళ్లను ప్రజలంతా సందర్శించి, వారిని ప్రోత్సహించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆకాంక్షించారు. స్థానిక స్టోన్ హౌస్ పేట పప్పుల వీధిలో ఏర్పాటు చేసిన విక్రయ స్టాళ్లను అదనపు కమిషనర్ గురువారం సందర్శించారు. స్టాళ్లలో ప్రతి ఒక్క ఇంటికీ అవసరమైన అన్ని ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని అదనపు కమిషనర్ తెలిపారు.

కమిషనర్‌ను కలిసిన 'అళహరి'

ప్రజాశక్తి-కావలి: కావలి మున్సిపాలిటీ పరిధిలో గతప్రభుత్వం హయాంలో 120 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని స్వయానా మునిసిపల్ కమిషనర్ ఆర్‌డిఒ సమక్షంలో చెప్పిన విషయం దృష్ట్యా ఇప్పటి వరకు ఎంత భూమి రికవరీ చేశారో కనుక్కోవడానికి జనసేన పార్టీ నాయకులతో కలిసి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ కలిసి చర్చించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లా డుతూ మా పార్టీ అధిష్టానము వారి ఆదేశాల మేరకు కావలిలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన 120 ఎకరాల భూకబ్జాలు, అక్రమ లేఔట్ గురించి వివరాలు, ఇంత వరకు ఎన్ని ఎకరాలు రికవరీ చేశారని మున్సిపల్ కమిషనర్ ని అడిగారు. దానికి సమాధానంగా కమిషనర్ , రెవెన్యూ వారి దగ్గర పూర్తి వివరాలు ఉన్నాయన్నారు. భూకబ్జాలపై త్వరలో ఆర్‌డిఒను కలిసి రెవెన్యూ వివరాలు కూడా సేక రించి, సమగ్ర రిపోర్ట్ మా అధ్యక్షు లు ఎపి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి సమర్పిస్తామని తెలిపారు.కార్యక్రమంలో బాలు, సుధీర్, రిషికేశ్, మస్తాన్, సాదు శ్రీధర్, వెంకయ్య పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తన దృష్టికి వచ్చినా, గుర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. గురువారం కలెక్టరు ఛాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిఎన్‌డిటి చట్టం నిబంధనల మేరకు స్కానింగ్ కేంద్రాలను నిర్వహించుకోవాలని, చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, ఎకో స్కానింగ్ నిర్వాహకులు పిసిపిఎన్‌డిటి చట్టం క్రింద ముందుగానే రిజిష్టరు చేసుకోవాలని సూచించారు. పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ వివరములను ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ (తనిఖీలు) ముమ్మరంగా తనిఖీలు చేయుటకు పదిమంది అధికారు లను నియమించినట్లు చెప్పారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, మహిళా పోలీసు డిఎస్‌పి కెసిహెచ్ రామారావు, ఎన్‌జివో కవితారెడ్డి, డిఐఒ డాక్టర్ ఉమామహేశ్వరి, డెమో కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.భారతదేశ సామాజిక ఉద్యమ చరిత్రలో మహాత్మా జ్యోతిరావు పూలే స్థానం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనకు, బాలికా విద్య కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, కలెక్టరేట్ ఎవో విజయకుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నామమాత్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు కొనసాగాల్సిన వైద్య సేవలు తూతూమంత్రంగా జరుగుతు న్నాయి.ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు వరకు, మరల రాత్రి 8 గంటల నుంచి వైద్య సేవలు కొనసాగుతున్నాయి. సాయంత్రం నాలుగు నుంచి 8 గంటల మధ్య పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండవు. ఇదే విషయాన్ని సంబంధిత డాక్టర్ సురేష్‌కు ఫోన్ లైన్ లో వివరణ అడగగా...డాక్టర్ మాట్లాడుతూ స్టాఫ్ నర్సు లు ముగ్గురు ఉండాల్సి ఉండగా ఒకరు డిప్యుటేషన్‌పై వేరే చోటికి వెళ్లారన్నారు.ఇద్దరు మాత్రమే స్టాఫ్ నర్స్ లు ఉన్నారని, అందువల్ల హాస్పిటల్ మూసి ఉండడం జరిగిందని తెలిపారు.పై విషయాన్ని గమనించి ఇకనైనా హాస్పిటల్ జరగడానికి కొనసాగేలా, పేద ప్రజలకు వైద్య సేవలు నిరంతరం కొనసాగేలా సత్వరమే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

తలుపులు వేసిన ఆరోగ్య కేంద్రం

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
ట్రంక్ రోడ్డు బ్రాంచి (ఇ విబి), శాంతి నగర్, ఎల్.ఐ.సి. ఆఫీస్ ఎదురుగా, కావలి, నెల్లూరు, ఎపి-524201

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం

క్రింది సంతకందారుడు **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి, సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3 తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60 రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్నిన్న ఋణగ్రహీతలు / హామీదారు చెల్లించనందున వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింద సంతకందారుడు **స్వాధీనం** చేసుకొన్నారని ఋణగ్రహీతలు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తితో వ్యవహారం చేసినచో ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు చెల్లించవలసిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ మొత్తాలకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

1	**ఋణగ్రహీతలు : శ్రీమతి షేక్ మఫీదా,** భర్త : షేక్ నాగూర్ షరీఫ్, 11-7-21ఎ, కసాయి వీధి, ఫస్ట్ లైన్, కావలి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524201. **బకాయి సొమ్ము :** తేది : 06-08-2024 నాటికి **రూ. 3,81,083.27/- (అక్షరాలా మూడు లక్షల ఎనభై ఒక్క వేయి ఎనభై మూడు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే)** + ది. 07-08-2024 నుండి వర్తింపచేయని వడ్డీ + ఇతర ఛార్జీలు **డిమాండ్ నోటీసు తేది : 06-08-2024** **స్వాధీనం తీసుకున్న తేది : 26-11-2024** **స్థిరాస్తి వివరములు : ఎ-షెడ్యూల్ :** నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కావలి సబ్ రిజిస్ట్రేషన్, కావలి మున్సిపాలిటీ లిమిట్స్, మద్దురుపాడు ఏరియా, సర్వే నెం. 17పి, 18, 19, 20 ని కలుపగా మొత్తం విస్తీర్ణం ఎకరా 20.66 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **బి - షెడ్యూల్ :** కావలి, మద్దురుపాడు, పి.ఎం.ఎ.వై. (యు)-వైఎస్‌ఆర్ జగనన్న నగర్, సర్వే నెం. 17పి, 18, 19, 20 వద్ద మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లు అవిభక్త వాటా భూమి 19 చ॥గ॥లు, బ్లాక్ నెం. బి15, ఫస్ట్ ఫ్లోర్ నందు 365 చ॥అ॥ల విస్తీర్ణంలోని (ఉమ్మడి ప్రాంతాలలో దామాషా వాటాతో సహా) నెం. ఎఫ్8 కి చెందిన ఒక ఫ్లాట్. **హద్దులు : (బి15 బ్లాక్) : తూర్పు :** ఓపెన్ స్పేస్ & రోడ్డు, **పడమర :** ఓపెన్ స్పేస్ & బి14, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్ & రోడ్డు, **దక్షిణం :** ఓపెన్ స్పేస్ & బి 16. **ఫస్ట్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. ఎఫ్8కి చెందిన హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ ఎఫ్7, **దక్షిణం :** శూన్యాకాశము.
2	**ఋణగ్రహీతలు : శ్రీమతి దేవరకొండ పెంచలమ్మ,** భర్త : రమణయ్య, 6-1-18బి, సపోటా తోట, కావలి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524201. **బకాయి సొమ్ము :** తేది : 04-07-2024 నాటికి **రూ. 3,87,557.41/- (అక్షరాలా మూడు లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల యాభై ఏడు రూపాయల నలభై ఒక్క పైసా మాత్రమే)** + ది. 05-07-2024 నుండి వర్తింపచేయని వడ్డీ + ఇతర ఛార్జీలు **డిమాండ్ నోటీసు తేది : 08-07-2024** **స్వాధీనం తీసుకున్న తేది : 26-11-2024** **స్థిరాస్తి వివరములు : ఎ-షెడ్యూల్ :** నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కావలి సబ్ రిజిస్ట్రేషన్, కావలి మున్సిపాలిటీ లిమిట్స్, మద్దురుపాడు ఏరియా, సర్వే నెం. 17పి, 18, 19, 20 ని కలుపగా మొత్తం విస్తీర్ణం ఎకరా 20.66 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **బి - షెడ్యూల్ :** కావలి, మద్దురుపాడు, పి.ఎం.ఎ.వై. (యు)-వైఎస్‌ఆర్ జగనన్న నగర్, సర్వే నెం. 17పి, 18, 19, 20 వద్ద మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లు అవిభక్త వాటా భూమి 19 చ॥గ॥లు, బ్లాక్ నెం. బి15, ఫస్ట్ ఫ్లోర్ నందు 365 చ॥అ॥ల విస్తీర్ణంలోని (ఉమ్మడి ప్రాంతాలలో దామాషా వాటాతో సహా) నెం. ఎఫ్7 కి చెందిన ఒక ఫ్లాట్. **హద్దులు : (బి15 బ్లాక్) : తూర్పు :** ఓపెన్ స్పేస్ & రోడ్డు, **పడమర :** ఓపెన్ స్పేస్ & బి14, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్ & రోడ్డు, **దక్షిణం :** ఓపెన్ స్పేస్ & బి 16. **ఫస్ట్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. ఎఫ్7 కి చెందిన హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** ఫ్లాట్ ఎఫ్8
3	**ఋణగ్రహీతలు : శ్రీమతి గొల్ల పద్మ,** భర్త : గొల్ల రామమూర్తి, 6-3-8ఎ, మణికలవారి వీధి, కావలి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524201. **బకాయి సొమ్ము :** తేది : 20-05-2024 నాటికి **రూ. 3,82,639.25/- (అక్షరాలా మూడు లక్షల ఎనభై రెండు వేల ఆరు వందల ముప్పై తొమ్మిది రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే)** + ది. 21-05-2024 నుండి వర్తింపచేయని వడ్డీ + ఇతర ఛార్జీలు **డిమాండ్ నోటీసు తేది : 20-05-2024** **స్వాధీనం తీసుకున్న తేది : 26-11-2024** **స్థిరాస్తి వివరములు : ఎ-షెడ్యూల్ :** నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కావలి సబ్ రిజిస్ట్రేషన్, కావలి మున్సిపాలిటీ లిమిట్స్, మద్దురుపాడు ఏరియా, సర్వే నెం. 17పి, 18, 19, 20 ని కలుపగా మొత్తం విస్తీర్ణం ఎకరా 20.66 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **బి - షెడ్యూల్ :** కావలి, మద్దురుపాడు, పి.ఎం.ఎ.వై. (యు)-వైఎస్‌ఆర్ జగనన్న నగర్, సర్వే నెం. 17పి, 18, 19, 20 వద్ద మొత్తం బ్లాక్ ఏరియా 608 చ॥గ॥లు అవిభక్త వాటా భూమి 19 చ॥గ॥లు, బ్లాక్ నెం. బి15, ఫస్ట్ ఫ్లోర్ నందు 365 చ॥అ॥ల విస్తీర్ణంలోని (ఉమ్మడి ప్రాంతాలలో దామాషా వాటాతో సహా) నెం. ఎఫ్6 కి చెందిన ఒక ఫ్లాట్. **హద్దులు : (బి15 బ్లాక్) : తూర్పు :** ఓపెన్ స్పేస్ & రోడ్డు, **పడమర :** ఓపెన్ స్పేస్ & బి14, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్ & రోడ్డు, **దక్షిణం :** ఓపెన్ స్పేస్ & బి 16. **ఫస్ట్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. ఎఫ్ 6 కి చెందిన హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ ఎఫ్ 5, **దక్షిణం :** శూన్యాకాశము.
4	**ఋణగ్రహీతలు : శ్రీమతి జక్కంపూడి శ్రీదేవి,** భర్త : జక్కంపూడి ప్రసన్నకుమార్, సిరిపురం, కావలి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524201. **బకాయి సొమ్ము :** తేది : 04-07-2024 నాటికి **రూ. 4,43,153.10/- (అక్షరాలా నాలుగు లక్షల నలభై మూడు వేల నూట యాభై మూడు రూపాయల పది పైసలు మాత్రమే)** + ది. 05-07-2024 నుండి వర్తింపచేయని వడ్డీ + ఇతర ఛార్జీలు **డిమాండ్ నోటీసు తేది : 08-07-2024** **స్వాధీనం తీసుకున్న తేది : 26-11-2024** **స్థిరాస్తి వివరములు : ఎ-షెడ్యూల్ :** నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కావలి సబ్ రిజిస్ట్రేషన్, కావలి మున్సిపాలిటీ లిమిట్స్, మద్దురుపాడు ఏరియా, సర్వే నెం. 17పి, 18, 19, 20 ని కలుపగా మొత్తం విస్తీర్ణం ఎకరా 20.66 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **బి - షెడ్యూల్ :** కావలి, మద్దురుపాడు, పి.ఎం.ఎ.వై. (యు)-వైఎస్‌ఆర్ జగనన్న నగర్, సర్వే నెం. 17పి, 18, 19, 20 వద్ద మొత్తం బ్లాక్ ఏరియా 704 చ॥గ॥లు అవిభక్త వాటా భూమి 22 చ॥గ॥లు, బ్లాక్ నెం. సి 10, గ్రౌండ్ ఫ్లోర్ నందు 430 చ॥అ॥ల విస్తీర్ణంలోని (ఉమ్మడి ప్రాంతాలలో దామాషా వాటాతో సహా) నెం. జి 6 కి చెందిన ఒక ఫ్లాట్. **హద్దులు : (సి10 బ్లాక్) : తూర్పు :** ఓపెన్ స్పేస్ & సి 11, **పడమర :** ఓపెన్ స్పేస్ & రోడ్డు, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్ & రోడ్డు, **దక్షిణం :** ఓపెన్ స్పేస్ & సి 09. **గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం. జి 6 కి చెందిన హద్దులు : తూర్పు :** ఓపెన్ స్పేస్, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ జి 5, **దక్షిణం :** ఓపెన్ స్పేస్.

తేది : 26-11-2024, స్థలం : ట్రంక్‌రోడ్డు బ్రాంచి, కావలి. **అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా**

వివిధ రకాల ఉత్పత్తులతో మెప్మా బజార్ ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్థానిక మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని అర్బన్ పీహెచ్ సీ వద్ద గురువారం మెప్మా బజార్ ను మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డిలు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ద్వారా స్వయంసంఘాల మహిళలు ఉపాధి కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వారు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల ఉత్పత్తులతో మెప్మా బజార్ ను ఏర్పాటు చేశారన్నారు. ఈ ఉత్పత్తులను ప్రజలకు తక్కువ ధరలకే విక్రయిస్తూ కొద్దిపాటి లాభాలు పొంది స్వయం ఉపాధి దిశగా సాగు తారన్నారు. రెండు రోజుల పాటు మెప్మా బజార్ అందరికి అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మెప్మా బజార్ ను ప్రోత్సహించాలని కోరారు. మెప్మా బజార్ శాశ్వత ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొగ్గవరపు శ్రీకాంత్ నారాయణ, టిడిపి నాయకులు ఉదయగిరి సుధాకర్, మెప్మా టిఎంసి మాధవి, మెప్మా సూపర్ వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హౌస్ హోల్డ్ సర్వే వేగవంతం

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని అన్ని సచివాలయాల్లో ప్రస్తుతం జరుగుతున్న హౌస్ హోల్డ్ సర్వే, డేటా ఎంట్రీలను మరింత వేగవంతం చేయాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి పేర్కొ న్నారు. మండలంలోని పడుగు పాడు పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో గ్రామ సచివాలయాల ఉద్యోగులు చేపడుతున్న సర్వే కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడమే కాకుండా పారదర్శకంగా దీనిని పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

పాఠశాలలో పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు: స్థానిక జెట్టి బలరామిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఎంఇఒ-2 చెంచులక్ష్మమ్మ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరితో ఆఫర్ సంబంధించిన పలు విషయాలను చర్చించారు. అపా ర్‌ను మరింత వేగవంతం చేసేలా తగు చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఆమె ప్రధానోపాధ్యాయులుకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని సముద్ర తీర ప్రాంతాలు ఊటుకూరు, పల్లిపాలెం, రామతీర్థం తదితర గ్రామాల్లోని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొదని తహశీల్దార్ చంద్రశేఖర్ తెలియజేశారు. భారీ గాలులు అధిక వర్షపాతం వచ్చే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని తెలియజేశారు

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కొడవలూరు: రాష్ట్ర పార్టీ నాయకులు నారా లోకేష్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో మండలంలో టిడిపి సభ్యత కార్యక్రమం గురువారం మండల టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మందిపాటి. ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొని పార్టీ సభ్యత్వాలను కట్టించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు.

పలుచోట్ల జ్యోతిరావు పూలే వర్ధంతి

నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆనంద్

నివాళులర్పిస్తున్న చేతి వృత్తిదారులు

కావలిలో నివాళులరిరిపస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు: జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతామని ఏపి చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ పేర్కొంది. గురువారం పూలే వర్ధంతి ని పురస్కరిం చుకొని గురువారం స్థానిక మినీ బైపాస్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీ చేతి వత్తుల సమన్వయ కమిటీ నాయకులు గుంజి దయాకర్ వత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు, కటికాల వెంకటేశ్వర్లు జిల్లా కన్వీనర్, కోడూరు వెంకట కృష్ణయ్య, తిరుపతి పెంచలయ్య రజక వత్తిదారుల సంఘం నాయకులు, ఆర్ కోదండరామిరెడ్డి వత్తిదారుల సంఘం, గోపసాని రమేష్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం, బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు వడ్డెర వతిదారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం మండలంలోని మాజీ టీడీపి మండల అధ్యక్షులు పిన్నిబో యిన సుధాకర్ రావు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అధ్యక్షులు వాసు, బిసి నాయకులు, తిరుపతి, మునయ్య టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతి సందర్భంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు గురువారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-కావలి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలేవర్ధంతిని పురస్కరించు కొని గురువారం కావలిలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న జ్యోతి రావు పూలేవిగ్రహానికి జనసేన పార్టీ ఇన్చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు పూలమాలలు వేసి, స్థానిక బాలాజీనగర్ కూడలి సమీపంలోని పూలే విగ్రహానికి పలువురు బీసీ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దఎత్తున నేతలు పాల్గొని పూలేకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి ప్రసూన,అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె సుధాకర్, సూపరింటెండెంట్ బాలాజీ నాయక్ ,ఆర్‌డిఒ ఎన్.ఎస్.అనూష తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- కావలి.: కావలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద పూలే విగ్రహానికి గురువారం సిపిఐ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు దమ్ము దర్గాబాబు మహబూబ్ భాషా లు పూలమాల వేసి, నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-నెల్లూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఆయన వర్ధంతి ని పురస్కరించుకొని గురువారం స్థానిక మినీ బైపాస్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో నూనె మల్లికార్జున యాదవ్, సుందరామి రెడ్డి జాయింట్ సెక్రటరీ, జమీర్ జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు: పి ఆర్ ఆర్ అండ్ వి ఎస్ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సుజాత ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే బోధనలు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.

సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు పంచాయతీలోని బేతనిపేట గ్రామంలో పెండింగ్‌లోని సిమెంట్ రోడ్డును గురువారం బోగోలు పంచాయతీ ఇన్‌ఛార్జ్ ముంతాల వెంకయ్య స్థానిక నాయకు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బోగోలు పంచాయతీ ఇన్‌ఛార్జి, మాజీ ఎంపీటీసీ ముంతాల వెంకయ్య బోగోలు పంచాయతీ బెతనీయ పేటకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు 210 మీటర్ల సిమెంట్ రోడ్డ ను 7 లక్షల నలభై వేల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోచిపాతల సంజయ్, శ్యాంసుందర్, గుంట గాని రాజా, ఎస్ డి,సుభాని, వినోద్, బంక ఫిలిప్, అనిల్, జయా నందం, విజయ్, ఫిలోమాన్, రాజు స్థానిక టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-దగదర్తి: మండలంలో తహశీల్దార్ పి.కృష్ణయ్య బాధ్యతలు చేపట్టారు. గతంలో రాపూరు తెలుగు గంగ ప్రాజెక్టులో పని చేస్తూ బదిలీ పర్వం దగదర్తికి బదిలీ కావడంతో గురువారం బాధ్యతలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులు సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు కార్యక్ర మంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ లక్ష్మీనారాయణ, డిటి గిరీష్, సీనియర్,జూనియర్ అసిస్టెంట్‌లు, ఆర్‌ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని సింగనపల్లి అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు కూంబింగ్ నిర్వహి స్తుండగా తరలించడానికి సిద్ధంగా ఉన్న 10 ఎర్రచందనం దుంగలను స్వాధీ నం చేసుకున్నారు. పట్టుకున్న దుంగలను ఆత్మ కూరు అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. ఫారెస్ట్ అధికారులు అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.

పొటాష్ వాడకం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు : రైతులందరూ కచ్చితంగా దుక్కిలో పొటాష్ ఎరువులు వాడకం అలవర్చు కోవాలని తద్వారా మొక్కకు వ్యాధులను తట్టుకునే శక్తి వస్తుందని కోవూరు ఏడిఏ డి. సుజాత తెలిపారు. ఆమె మండలంలోని కొడవలూరు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్ర మంలో ఎం ఏ ఓ, సి .హెచ్. ఎస్ .లక్ష్మి ,ఎ ఇ ఓ పి .వెంక్రటావు ,విఏఏ జి .కవిత ,మహేష్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై తగు చర్యలు

ప్రజాశక్తి-కావలి: కావలి పురపాలక సంఘ పరిధిలో గల 17వ వార్డు, బుడమగుంట ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ లలో తాగు నీరు సరఫరా సమస్య ఉండడంతో కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ పరిశీలించారు. నీటి సమస్యను పునరా వృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి తెలియజేశారు.

దేశ్‌కి ప్రకృతి పరీక్ష అభినయ్

ప్రజాశక్తి-కలిగిరి కేంద్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన దేశ్ కి ప్రకృతి పరీక్ష అభినయ్ ఆయుర్వేదం భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ద్వారా ప్రజల వద్దకు తీసుకురావడం జరిగింది.

CHANGE OF NAME

I, PATAN IRFAN AHAMED (Old Name), Resident at D. No.22/86, Halthalim Street, Near Shadi Manzil, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

PATAN IRFAN AHMEDKHAN
(New Name)
S/o. PATAN AHMED KHAN

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 821 / 2020

M/s. State Bank of India, RASMECC & SARC, Vedayapalem, Nellore, represented by its **Chief Manager** - Plaintiff

Vs

M/s. Sravani Auto Xerox and Internet, Represented by its Proprietor
Gokula Mammula - Defendant

Notice to Defendant

M/s. Sravani Auto Xerox and Internet,
Represented by its Proprietor
Gokula Mammula,
W/o **Babu,** residing at D.No.12/890,
Opp: B.Ed College, Santhapet,
Nellore City, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-12-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.